16

# యేసు పునరుత్థానం

## మత్తయి 28; మార్కు 16; లూకా 24; యోహాను 20; 21

*"దూత ఆ స్త్రీలను చూచి – మీరు భయపడకుడి, సిలువ వేయబడిన యేసును మీరు వెదకుచున్నారని నాకు తెలియును; ఆయన ఇక్కడ లేడు; తాను చెప్పినట్టే ఆయన లేచియున్నాడు; రండి ప్రభువు పండుకొనిన స్థలము చూచి త్వరగా వెళ్ళి ఆయన మృతులలోనుండి లేచియున్నాడని ఆయన శిష్యులకు తెలియజేయుడి ..." (మత్తయి 28:5-7).*

ఆదివారము సమాధి ఖాళిగా ఉన్నది. ఒక దేవదూత యిలా అడిగెను, "... సజీవుడైన వానిని మీరెందుకు మృతులలో వెదకుచున్నారు? ఆయన ఇక్కడలేడు, ఆయన లేచియున్నాడు" (లూకా 24:5బి, 6). అక్కడ ఖాళి సమాధి లేకుండా ఉండి ఉన్నట్టయితే ప్రపంచం యేసును గూర్చి వినియుండదు. పునరుత్థానం క్రైస్తవ్యమును అన్ని మతములనుండి వేరుపరచి వ్యత్యాసమును నిర్వచిస్తున్నది.

యేసు తిరిగి చైతన్యపరచబడలేదు, పునర్జన్మ పొందలేదు, లేదా తిరిగి సృష్టించబడలేదు; ఆయన పునరుత్థానుడైనాడు. ఆయన "మరణము ద్వారా వెళ్ళి మరియు అవతలవైపున ఒక క్రొత్త ప్రపంచంలోనికి వెళ్ళాడు, ఒక క్రొత్త లోకము మరియు మరణము లేని సృష్టి, ఇప్పటికి భౌతికమైనది ఏదో ఒక రూపాంతరము పొందునది."[1] చరిత్రలో ఎవరికి జరగనిది యేసునకు జరిగినదని క్రైస్తవ్యము పేర్కొంటుంది. మన క్రైస్తవ నిరీక్షణ కేవలం ఆత్మ యొక్క శాశ్వతమును బట్టియే కాదు, కాని పునరుత్థానము మరియు మన శరీరములు మార్పు పొందుటను బట్టి కూడా.

చాలా మతాలకు పరిశుద్ధ స్థలములు ఉన్నాయి; క్రైస్తవ్యమునకు లేదు. ఇతర మతములకు సమాధులున్నవి; క్రైస్తవ్యమునకు లేదు. ఒక "చనిపోయిన రక్షకుని" వలన ప్రయోజనమేమి?

ఎవరూ పునరుత్థానమును చూడలేదు. అక్కడ ఎవరున్నారు? అక్కడ దేవుడున్నాడా? దేవుడు యేసును లేపాడు.[2] పరిశుద్ధాత్మ అక్కడున్నాడా? పరిశుద్ధాత్మ యేసును లేపాడని పౌలు చెప్పాడు (రోమీయులకు 8:10, 11). అక్కడ దూతలున్నారా? మనకు తెలియదు. మనుష్యుడు లేడు! ఖాళి సమాధిని బట్టి క్రైస్తవులు యేసును దేవుని కుమారుడని నమ్ముదురు! ఆయన శరీరంలోని ఒక ఎముక అక్కడ కనుగొనబడియుంటే క్రైస్తవ్యము పూర్తిగా నశించిపోయుండేది. పౌలు యిలా చెప్పాడు, "ఆయనను మరియు ఆయన పునరుత్థాన బలమును ఎరుగు నిమిత్తము" (ఫిలిప్పీయులకు 3:10ఎ). యేసు

భౌతికముగా చనిపోయాడు మరియు అక్షరార్థంగా పునరుత్థానుడైనాడు. దాని అర్థము ఆయన నేడు సజీవుడైయున్నాడు. ఆయనయందలి విశ్వాసముంచి మరియు నేడు ఆయనకు విధేయులై ఉండాలనే అర్థానిస్తుంది. అదే సువార్త సందేశము! క్రైస్తవుని నిరీక్షణ మరణం తర్వాత జీవితము కాదు, కాని జీవిత *కాలము!* "పునరుత్థానమును మరియు జీవమును నేనే ..." (యోహాను 11:25, 26); "నేనే మార్గమును, సత్యమును, మరియు జీవమును" (యోహాను 14:6ఎ) అని యేసు చెప్పాడు.

నిజముగా జరుగనంతవరకు పునరుత్థానము అర్థరహితమైనది. యేసు అబద్ధికుడు కాదు, హాస్యగాడు కాడు, లేదా ఒక మోసగాడు కాడు. సిలువ ఒక కట్టు కథ కాదు. అది ఒక పురాణం కాదు లేదా ఒక రూపకాలంకారం కాదు. ఆయన మరణము, సమాధి, మరియు పునరుత్థానములు నిజమైనవి. యేసు చారిత్రాత్మకం. క్రైస్తవులకు ఒక సమాధుల తోట లేక ఒక సమాధి లేదు. ఎందుకంటే, క్రీస్తు సమాధి ఖాళిగా ఉన్నదన్న విషయాన్ని ఎవ్వరు తిరస్కరించలేరు.

## సమాధి

సాతానుకు ఎప్పుడైన నరకంలో పండుగ విందును జరిగించుకొని ఉంటే, అది యేసు శవముగా ఉన్న పస్కా పండుగ సబ్బాతు దినమందు జరిగి ఉండొచ్చు. యేసు యొక్క పునరుత్థానము అపవాది యొక్క సంబరానికి ముగింపు కలిగింది, మరియు ప్రపంచ వ్యాప్తంగా, పరలోకపు సంతోషమును వ్యాపించింది.

సువార్త సందేశమేమనగా క్రీస్తు యొక్క మరణము, *సమాధి,* మరియు పునరుత్థానము (1 కొరింథీయులకు 15:1–4). సమాధిని ఆలోచించుట మాని మరణము మరియు పునరుత్థానము గురించి ఆలోచించరాదు. ఒక సమాధి మరణమును కోరును. యేసు స్పృహకోల్పోయాడా లేదా కోమాలో ఉన్నాడని సందేహస్తులు అద్భుతమైన ఒక కథను మరియు అధికారులను ఆయన మోసపరచాడని చెప్పుదురు. యేసు శవము ఎక్కడున్నదో దూతలు చూపించారు (మత్తయి 28:6; మార్కు 16:6). పునరుత్థానము ఒక మరణమును మరియు ఒక సమాధిని కోరును. ఒక సమాధి ఒక శరీరమును కోరును.

"అందరూ ఓడిపోయిరి. మరణం గెల్చింది; జీవం ఓడిపోయింది" అని సమాధి కేకపెట్టింది. శుక్రవారం పరిస్థితులు నిరాధారంగా ఉన్నట్టు కనిపిస్తుంది, కాని ఆదివారమున పునరుత్థానము జరిగింది!

యేసు తన "అంత్య క్రియలకు – ముందు ప్రణాళిక" కలిగియుండలేదు. ఆయన కుటుంబ సభ్యులైనను లేదా ఆయన అపొస్తలులైనను ఆయనను సమాధి చేయలేదు. దేవుని యొక్క గంభీరమైన సిద్ధపాటును చూచి ఆశ్చర్యపడుదాం! క్రీస్తు ఒక దరిద్రుని వలె మరణించాడు, కాని ఒక రాజువలె సమాధి చేయబడినాడు! అరిమతయియ యోసేపు మరియు నీకొదేము, కొంతమంది స్త్రీలు కలిసి, యేసు శరీరమును సన్నపు నారబట్ట లతో చుట్టి మరియు సుగంధ ద్రవ్యములతో మరియు ఒక క్రొత్త సమాధిలో ఆయనను సమాధి చేసారు (మత్తయి 27:57–61; మార్కు 15:42–47; లూకా 23:50–56;

యోహాను 19:38-42). దేవుడు తనవారిని గూర్చి జాగ్రత్త తీసుకొంటాడు!

చనిపోయిన వారిని మాత్రమే నీవు సమాధి చేయుదువు. పిలాతు, యోసేపు, నీకొదేము, మరియు ఆ స్త్రీలకు ఆయన చనిపోయాడని తెలుసు. యేసు మరణం చాలా ఆధారాలతో దృఢపరచబడిన వాస్తవం.

## మూడు రోజులు

ఆదివారము, అనగా పునరుత్థాన దినమునుండి వెనుకకు మూడు రోజులు లెక్కించితే, కొంతమంది యేసు బుధవారమున సిలువ వేయబడినాడని లెక్కలు వేయుదురు. సువార్తలలో వ్రాయబడిన యేసు యొక్క చివరి కార్యక్రమాలలోని చివరి వారపు పనుల వివరములలోకి వెనుకకు వెళ్ళుచున్నాము. గురువారపు దినము పరిస్కారంకంటె ఎక్కువ సమస్యలు సృష్టించుతుంది. ఆయన "మూడవ దినమున" పునరుత్థానుడైనాడని - "నాల్గవ దినమున" లేక "ఐదవ దినమున" కాదని బైబిలు బోధిస్తుంది. గడిచిన శతాబ్దములుగా, శుక్రవారము ఆయన మరణించిన దినముగా చూపబడుచున్నది. కొంతమంది దానిని "మంచి శుక్రవారము" అని కూడా పిలుస్తున్నారు.

యోనాకు సంబంధించిన మూడు పగలు మరియు మూడు రాత్రులను గూర్చి యేసు బోధించాడు (మత్తయి 12:40) - కాని అది అలంకారముగా చెప్పబడినది కాని, అక్షరార్థం కాదు. ఒకవేళ ఆయన మూడు పూర్తి పగలు మరియు రాత్రులు సమాధిలో గడిపి యుండినట్లైతే, పునరుత్థానము "నాల్గవ రోజున" లేదా "ఐదవ రోజున" ఉండేది. మానవుడు గడియలను లెక్కిస్తాడు; బైబిలు "మూడవ దినమును" ప్రస్తావిస్తుంది. యూదుల లెక్కల ప్రకారము, శుక్రవారము నుండి ఆదివారము మూడవ దినము. యూదుల అధికారులకు ఇది తెలుసు (మత్తయి 27:63). యేసు చెప్పినది ఏమిటో వారికి తెలుసు కాబట్టి వారు యేసుపై చర్య తీసుకోమని పిలాతును అడిగారు. యేసు పునరుత్థానము తరువాత అపొస్తలులు దీనిని జ్ఞాపకము చేసికొన్నారు (లూకా 24:8; యోహాను 2:18-22). గనుక వారు అప్పుడు యేసు యొక్క అర్థమును అవగాహన చేసుకొన్నారు.

సాధుస్వభావంగల యేసువలె మన మనస్సులను మనం కలిగి ఉండలేదు, హేరోదును గూర్చి యేసు కఠినంగా ఇలా చెప్పాడు, "మీరు వెళ్లి, ఆ నక్కతో ఈలాగు చెప్పుడి - ఇదిగో నేడును రేపును నేను దయ్యములను వెళ్లగొట్టుచు (రోగులను) స్వస్థపరచుచునుండి *మూడవ దినమున* పూర్ణసిద్ధి పొందెదను" (లూకా 13:32; నొక్కి చెప్పింది నాది). ఆయన లక్ష్యమును ఆయన మూడవ దినమున చేరుకొన్నాడు - ఆదివారము, మరణమునుండి లేచిన దినము!

## పునరుత్థానమును గూర్చిన అమోఘమైన రుజువులు

"ఆయన శ్రమపడిన తరువాత నలువది దినములవరకు వారికగపడుచు, దేవుని రాజ్య విషయములను గూర్చి బోధించుచు, అనేక ప్రమాణములను చూపి వారికి

తన్నుతాను సజీవునిగా కనుపరచుకొనెను” (అపొస్తలుల కార్యములు 1:3). క్రైస్తవ్యం నిర్దిష్టమైన మరియు నమ్మదగిన రుజువులమీద కట్టబడుచున్నది. మరణమును గూర్చి యేసు ఏమి చేయలేకపోయినట్లయితే అప్పుడు ఆయన చేసినదంతయు లెక్కకు శూన్యమగును. అపొస్తలుల కార్యముల గ్రంథము పునరుత్థానమును గూర్చి వాదించడము లేదు – అది దానిని ప్రకటిస్తుంది! ఒక చనిపోయిన రక్షకుడు క్రైస్తవ్యమును పుట్టించలేడు. లేమన్ అబ్బాట్ యిలా చెప్పాడు, “యేసు క్రీస్తు యొక్క పునరుత్థానము చరిత్రలో ప్రమాణీకరించబడిన సత్యము.”[3]

సందర్భములోని రుజువులను యూదా చట్టము తిరస్కరించింది. ఒకరు లేదా ఎక్కువ సాక్షుల ఆధారం పై (2 కొరింథీయులకు 13:1) తీర్పు జరుగుతుంది. లేఖనములయందు సాక్షులకు కావలసినంత అవకాశమును దేవుడు కలిగించియున్నాడు. ఏ చట్టము ఎదుట అయినను పునరుత్థానము నిలుచును.

(1) *శత్రువులు.* విరుద్ధముగా, శిష్యులు సందేహించినప్పుడు శత్రువులు నమ్మినారు. మూడవ రోజున ఒక పునరుత్థానం జరుగునని యేసు వాగ్దానం చేసాడని పిలాతును హెచ్చరించాడు. “... మీ చేతనైనంత మట్టుకు సమాధిని భద్రము చేయుడి’ ’ అని (మత్తయి 27:65) పిలాతు చెప్పాడు. ద్వారమునకు అడ్డముగా ఒక పెద్ద రాతిని ఉంచి మరియు ముద్ర వేశారు. సమాధి యొద్ద సైనికులు కావలియుంచబడ్డారు. మనుష్య రీతిగా మాట్లాడుచున్నాను, మనిషి ఆ శరీరమును తొలగించియుండడు.

రాయి ప్రక్కకు తొలగించబడి, ఖాళీ సమాధి కనబడుటను ఆ స్త్రీలు కనుగొన్నారు, ఏ ఒక్కరు, “ఆ శరీరమును కనుగొనుడి!” అని కేకవేయలేదు. శరీరమును కనుగొనుటకు ఇంటింటికి ఎవరూ వెళ్ళలేదు. ఒక శవము కనుగొనబడదని యేసు యొక్క శత్రువులకు తెలుసు! సమాధి ద్వారము యొద్ద ఉన్న రాయి యేసు బయటికి వచ్చుటకు దారినివ్వడానికి ప్రక్కకు తొలగలేదు కాని మనుష్యులు సమాధి లోపలికి వెళ్లుటకు ప్రక్కకు తొలగించబడింది. యూదుల అధికారులు, పరిసయ్యులు, రోమా సైనికులు, పిలాతు మరియు హేరోదులు ఏమి చేయలేకవున్నారు. యేసు పునరుత్థానుడైనాడని వారికి తెలుసు! వెనువెంటనే ఈ వార్తను అణచివేయడానికి ప్రయత్నించారు.

చరిత్ర అంతా కూడా ఎవరూ యేసు శరీరమును కనుగొనలేదు. ఆ నిశ్శబ్దము వెనుకంజవేయుచున్నది! ఒక శరీరమును గుర్తించక ఉండునట్లు పరాధీనం చేయుట దానికదే ఒక ఆశ్చర్యము. పేతురు మొదట సువార్త సందేశమును చెప్పినప్పుడు (అపొస్తలుల కార్యములు 2), అతను సమాధుల తోటకు అతి దగ్గరగా ఉన్నాడు. మూడు వేలమంది అతని సందేశమునకు విధేయులైనారు. అతను వారితో, “మీరు సిలువ వేసిన యీ యేసునే దేవుడు ప్రభువుగాను, క్రీస్తుగాను, నియమించెను. ఇది ఇశ్రాయేలు వంశమంతయు రూఢీగా తెలుసుకొనవలెనని” చెప్పాడు (అపొస్తలుల కార్యములు 2:36). “ఆ శరీరము ఏమైనది?” అనే ప్రశ్నను విమర్శకులు ఎదుర్కొన్నారు.

(2) *స్త్రీ.* పునరుత్థానుడైన యేసు మొదటిగా, మరియకు కనబడ్డాడు (మార్కు 16:9; యోహాను 20:1–18). సమాధిలో చూచుటకు ఆ స్త్రీ వచ్చింది. దీనినిబట్టి వారిని గౌరవిద్దాం! ఒక పునరుత్థానమును ఊహించుటకు వారు ఎప్పుడూ

సాహసముచేయలేదని నీవు అర్థము చేసుకొన్నప్పుడు వారి సాక్ష్యము బలపరచబడినది. వారు అపొస్తలులను కనుగొనినప్పుడు, అపొస్తలులు వారి ఎదుట నవ్వారు మరియు నమ్ముటకు తిరస్కరించారు (మార్కు 16:10, 11; లూకా 24:11). దీనివలననే యేసు అపొస్తలులను గద్దించాడు (మార్కు 16:14). వారందరు చనిపోయిన ఒక శరీరము మీద చాలా దృష్టి పెట్టియున్నారు కాని సజీవుడైన ఒక రక్షకుని వారు గుర్తించలేక పోయారు!

(3) *యోహాను.* యోహాను సమాధి యొద్దకు వచ్చాడు, నిలుచున్నాడు, మరియు తర్వాత పేతురుతో కూడా లోపలికి వెళ్ళాడు. అతడు సమాధిలోని బట్టలన్ని చూచినప్పుడు, అతడు ఆధారములన్నిటిని సేకరించాడు. అతడు చూచి మరియు విశ్వసించాడు (యోహాను 20:2-8).

(4) *అపొస్తలులు.* పిరికివారు త్యాగం చేయువారిగా మారారు! దీనిని ఏది వివరించగలదు? పునరుత్థానమే! మత్తయి, మార్కు, లూకా, యోహాను మరియు పౌలులు అధికారముగల సాక్షములనిచ్చారు. నీవు వారిని అబద్ధమని ముద్రవేయగలవా? బైబిలులో ఉన్న సువార్త సందేశములను నీవు నమ్మగలవా? పండితులు లూకాను మొదటి ర్యాంకు చరిత్రకారుడందురు. ఆది సంఘము యేసు యొక్క ప్రారంభమును, పెరుగుదలను మరియు ప్రస్తుతము ఉనికి కలిగి కొనసాగుటను గూర్చి నీవు వివరించగలవా? అది అంతా పునరుత్థానమునుండే సంభవించింది!

(5) *"అనుమానించుచున్న" తోమా.* ఇతరులవలె, తోమా కూడా యేసు మరణం వలన ఎక్కువ దుఃఖములో ఉన్నాడు. అతను మొదటి సమావేశమును కోల్పోయాడు (యోహాను 20:24-29 చూడు). ఈ అపజయము అతని ఆత్మకు చాలా ఆపద కలిగించింది. శిష్యులు ఆయన వెంట వెళ్ళారు. నేడు మనము దానిని నేర్చుకొని మరియు అనుసరించాలి (గలతీయులకు 6:1, 2; యాకోబు 5:19, 20; యూదా 22, 23). తరువాత సమావేశమునకు అతను హాజరైనాడు. అతనితో కఠినముగా ఉండవద్దు. పునరుత్థానుడైన ఒక మనుష్యుని నీవు ఎప్పుడైనా చూసావా? అలాంటి ప్రకటనను నీవు నమ్ముతావా? "వేళ్ళ పరిక్షను" తోమా కోరినాడు. దానిని యేసు స్వాగతించాడు! "నా ప్రభువు మరియు నా దేవా!" అని తోమా ప్రకటించాడు.

(6) *అపొస్తలుడైన పౌలు.* ఆ తరువాత కాలంలో జరిగిన పౌలు (సౌలు) యొక్క మార్పు పునరుత్థానమును దృఢపరచడానికి చాలు. అపొస్తలుల కార్యములోని 9 మరియు 22 అధ్యాయములలో అతని చరిత్రను చదువు. శ్రమపెట్టుచున్న వాడు సువార్తికుడైనాడు! ఎందుకు? పునరుత్థానుడైన యేసును అతడు చూసాడు (1 కొరింథీయులకు 9:1; 15:8). అతనికి ఏ అనుమానములు లేవు. అతని యొక్క విశ్వాసము కొరకు మరియు అతని సువార్త కొరకు చనిపోయాడు. పౌలు పునరుత్థానమందు నమ్మికయుంచాడు మరియు ఒక శరీర పునరుత్థానమును గూర్చి బోధించాడు.

(7) *ప్రత్యక్షతలు.* చాలామంది పండితులు పది పునరుత్థాన ప్రత్యక్షతలను మరికొందరు పన్నెండును పేర్కొన్నారు:

- మగ్దలేనే మరియకు (మార్కు 16:9–11; చూడు యోహాను 20:1–18)
- మరియొక స్త్రీకు (మత్తయి 28:1–10)
- సీమోను పేతురుకు (లూకా 24:34)
- ఎమ్మాయి మార్గములో ఇద్దరు పురుషులకు (లూకా 24:13–32; చూడు మార్కు 16:12)
- పదిమంది అపొస్తలులకు, తోమా లేకుండా (యోహాను 20:19–25; చూడు మార్కు 16:14; లూకా 24:36–49)
- పదనకొండు అపొస్తలులకు, తోమాతో కూడ (యోహాను 20:26–29)
- గలలీ సముద్రం యొద్ద ఏడుగురు శిష్యులకు (యోహాను 21:1–23)
- గలలీయలోని పదనకొండుమంది అపొస్తలులకు (మత్తయి 28:16–20; చూడు మార్కు 16:15–18)
- ఐదువందలకంటే ఎక్కువున్న సహోదరులకు (1 కొరింథీయులకు 15:6)
- యాకోబునకు (1 కొరింథీయులకు 15:7)
- పదనకొండుమంది అపొస్తలులకు (లూకా 24:50–53)
- పౌలునకు (1 కొరింథీయులకు 15:8; చూడు అపొస్తలుల కార్యములు 9; 26)

ఆయన శత్రువులకు యేసు కనబడలేదు అను విషయమును గమనించాలి – యూదుల మతాధికారులు, పిలాతు, లేదా హేరోదులకు. ఆయన తన శిష్యులకు కనబడ్డాడు.

సాక్ష్యములు ప్రకటించబడినవి!

## పరిహాసకరమైన భాగములు

బైబిలు ఒక ఆకర్షణ కలిగిన పుస్తకము. మనుష్యులు దీనిని వ్రాసియుండరు. మనము దానిని పొందగలిగినట్లే మనము దానిని వ్రాసియుండలేము. ఈ వాస్తవం దైవావేశమునకు శక్తివంతమైన వాదన.

(1) *స్త్రీలు.* దూతలు మరియు యేసు మొదట స్త్రీలకు కనబడినారు! సుగంధ ద్రవ్యములతో స్త్రీలు వచ్చారు. ఇది ఒక అందమైన చిత్రము, కాని ప్రయోగాత్మకం కాదు. తరువాత అది వారికి సంభవించినది: ఈ బండను ఎవరు తొలగించగలరు? నిజానికి బలము కలిగిన చాలామంది పురుషులు అవరసమైయుండాలి, కాని దానికి ఒక దేవదూత మాత్రమే అవసరమైయుండినది!

(2) *సైనికులు.* ఒక సమాధిని ఒక సైనికుల గుంపు కాపలా కాయడము కంటే మరేదైనా వినోదకరమైనది ఉంటుందా? అక్కడ ఒక భూకంపం జరిగింది; అప్పుడు ఒక దూత రాతిని ప్రక్కకు త్రోసింది (మత్తయి 28:2). కాపలా దారులు జీవంలేని నిశ్చేష్టులుగా మారారు. వారు గద్దింపబడ్డారా? “ఆ శరీరమును కనుగొనండి” అని వారికి ఆజ్ఞ ఇవ్వబడినదా? లేదు! ప్రధానయాజకులు కాపలాదారులకు ఎక్కువ ద్రవ్యమును లంచంగా ఇచ్చి వారు నిద్ర పోయినట్లు చెప్పమన్నారా (మత్తయి 28:11–

15)! ద్రవ్యము పొందిన ఒక సైనికుడు తన కాపలా పనిలో తాను నిద్రపోతే అది ఎల్లప్పుడు చాలా పెద్ద నేరము – కాని ఈ సంద్భంలో అలా జరుగలేదు!

(3) *ఎమ్మాయి మార్గములో శిష్యులు.* ఆ రోడ్డులో నడుచుచున్న ఇద్దరు శిష్యులను యేసు కలుసుకొన్నాడు (లూకా 24:13–32). యెరూషలేములో జరుగుచున్నవన్నీ యేసు "చూడలేక పోయాడని" వారు ఆశ్చర్యపోయారు. దానిని చూడలేక పోయినవారు వారే! యేసు లేఖనములను ఉపయోగించుచూ సువార్తను వారికి బోధించాడు. ఆయన రొట్టెను ఆశీర్వదించి మరియు విరచునంత వరకు వారు యేసును గుర్తించలేదు.

## పునరుత్థాన శక్తి

యేసును మరణమునుండి లేపిన ఆ శక్తి పాపులకు ఒక క్రొత్త జీవితమును ఇవ్వగలదు. క్రీస్తు యొక్క మరణము, సమాధి మరియు పునరుత్థానములోనికి బాప్తిస్మము పొందడముతో ఆ క్రొత్త జీవితము ప్రారంభమగును (రోమీయులకు 6:3–7). ఒక పాపి యొక్క గొప్ప అవకాశము ఏమనగా క్రీస్తుతో మరియు క్రీస్తులోనికి బాప్తిస్మమందు పాతిపెట్టబడడము!

"... నేను ఆయనను మరియు ఆయన యొక్క పునరుత్థాన శక్తిని తెలుసు కొనునట్లు" (చూడు ఫిలిప్పీయులకు 3:7–11) అని పౌలు చెప్పాడు. సంఘము యొక్క హృదయం మరియు ఆత్మ ఏదనగా, తప్పిపోయినవారిని వెదకి మరియు రక్షించడం. ఇది సువార్త శక్తి, అనగా తిరిగి లేచిన ప్రభువు యొక్క సందేశము ద్వారా చేయబడుతుంది. సిలువ విజయమును సాధించెను; పునరుత్థానం దేవునిచే ఆమోదింపబడిన, దృఢపరచబడిన, అంగీకరించబడిన త్యాగపూరితమైన మరణం. మరణం యేసుని బంధించలేదు (అపొస్తలుల కార్యములు 2:22–36). మరణమందు యేసు మరణమును ఓడించి, తీసివేశాడు (2 తిమోతి 1:10). సిలువ "మరణము యొక్క మరణమును" సూచిస్తుంది. అపవాదినుండి మరణము యొక్క శక్తిని యేసు తీసుకొన్నాడు; మరణపు "ముల్లు" నుండి యేసు మనలను విడుదల చేసాడు (1 కొరింథీయులకు 15:54–57). పాపులు క్రీస్తు యొక్క మరణము చేత రక్షింపబడ్డారు – ఆయన పునరుత్థానము చేత కాదు.

ఆయన మరణము చేత, పాప మరణముల నియమమునుండి యేసు మనలను రక్షించాడు (రోమీయులకు 8:1, 2). పాపమును జయించుట అనగా మరణమును తొలగించుట. యేసు పరలోకమందు ఆయన రక్తముతో ప్రత్యక్షమగును (హెబ్రీయులకు 10). ఆయన "పునరుత్థానమును మరియు జీవము"నైయున్నాడన్నది (యోహాను 11:25, 26), కేవలం "అమరత్వం మరియు జీవం" కాదు. నరకము నిత్యమైనది. మన ఆత్మలు నిత్యమైనవి. యేసు నిత్యమైన "పునరుత్థానము"! మనము మార్పుపొందుటను పౌలు వాగ్దానము చేసాడు (1 కొరింథీయులకు 15:50–58). క్రీస్తు లేచియుండక పోతే, అప్పుడు మన విశ్వాసము వ్యర్థమే (1 కొరింథీయులకు 15:12–19).

యేసు యొక్క పునరుత్థానము మన పునరుత్థానమునకు గ్యారెంటి. యెరూషలేము సమాధుల తోటలో దేవుడు యేసు కొరకు ఏమి చేసాడో, ఆయన మన కొరకు చేయును. మనము చనిపోవుటకొరకు కాదు, కాని జీవించుటకు నిర్మించబడ్డాం. పునరుత్థానము

యొక్క నిరీక్షణ, బోధ గురించి ఇప్పుడు ఏమిటి? నా జీవితం నిరర్థకం కాదు; దానికొక ఉద్దేశం ఉంది. నా అపజయాలు నశింపజేయునవి కాదు; అవి క్షమించబడినవి, నా మరణం అంతం కాదు; ఒక పునరుత్థానం ఉంది. ఎంతటి నిరీక్షణ! మనము యేసునిపోలి ఉందుము! ఆయన సిలువ మీద ఉన్నప్పుడు, అపవాది ఓడిపోయాడు, పాపం ఒప్పింపబడింది, మరియు మరణం తీసివేయబడింది. “అయినను మన ప్రభువైన యేసు క్రీస్తు మూలముగా మనకు జయము అనుగ్రహించుచున్న దేవునికి స్తోత్రము కలుగును గాక” (1 కొరింథీయులకు 15:57).

*సిలువే ...*
*తప్ప మరొక మార్గం లేదు!*

---

సూచన

[1]N. T. (Tom) Wright, *Luke for Everyone* (Louisville, Ky.: Westminster John Knox Press, 2004), 296-97. [2]చూడు అపొస్తలుల కార్యములు 2:24, 32; 3:15, 26; 4:10; 5:30; 10:40; 13:30, 33, 34; 17:31; రోమీయులకు 10:9; 1 కొరింథీయులకు 6:14; 2 కొరింథీయులకు 4:14; గలతీయులకు 1:1; ఎఫెసీయులకు 1:20. [3]Lyman Abbott, *The Theology of an Evolutionist* (New York: Outlook Co., 1925), 129.